# సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం



బీఆర్ఎస్‌లో చేరిన వారితో కలిసి నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియా నాయక్

- సీఎం కేసీఆర్ పాలనలో నిరుపేదల అభివృద్ధి, పథకాలు..
- తెలంగాణను అన్నపూర్ణగా మార్చింది సీఎం కేసీఆరే..
- మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్ఎస్ ఇల్లెందు అభ్యర్థి, ఎమ్మెల్యే హరిప్రియా నాయక్
- కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి 150 కుటుంబాలు చేరిక

బయ్యారం నవంబర్ 14: రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని, సీఎం కేసీఆర్ పాలనలో నిరుపేదలు అభివృద్ధి చెందారని బీఆర్ఎస్ ఇల్లెందు అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ అన్నారు. మండలంలోని సింగారం, పందిపడు, నర్సాపురం, కొత్తగుంపు, కొత్త లక్ష్మీపురం, టేకులగూడెం గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 150 కుటుంబాలు, రామచంద్రపురం వార్డు సభ్యుడు మాలోత్ శారద, వెంకటాపురం వార్డు సభ్యుడు సనప వెంకటేశ్వర్లు, లక్ష్మీపురం సనప నరేశ్ మంగళవారం పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ధనియాలపాడులో ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. నాడు సాగునీరు లేక ఇబ్బంది పడిన రైతులు నేడు పుష్కలంగా నీరు ఉండడంతో కోట్ల టన్నుల ధాన్యం పండించడంతో అన్నపూర్ణగా మారిందన్నారు. రైతులు, ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ సర్కార్‌ను ప్రజలు మరోసారి గెలిపించాలని కోరారు. ఓట్ల కోసం ప్రజలకు మాయ మాటలు చెప్పే వారిని నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరువు కాటకాలు, చిమ్మ చీకట్లు తప్పవన్నారు. ప్రజలు అవగాహనతో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన బీఆర్ఎస్ సర్కార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. కార్యక్రమంలో ముఖ్య నాయకులు గుగులోత్ సురేశ్, చింత నారాయణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### గాలం వేసే నాయకులకు కాలం చెల్లింది

ఇల్లెందు రూరల్: గాలం వేసే కాంగ్రెస్ నాయకులకు కాలం చెల్లిందని, పదవులు పొంది పార్టీకే ద్రోహం చేసిన వారిని గ్రామాల్లోకి రానివ్వద్దని బీఆర్ఎస్ ఇల్లెందు అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ అన్నారు. మండలంలోని మామిడిగుండాల, ధనియాలపాడు, ఒడ్డుగూడెం పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నేడు గ్రామాల్లో సీసీ రోడ్లతో రాకపోకలు సజావుగా సాగుతున్నాయని, ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. పోడు సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు ఇప్పించిన ఘటన సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే అత్యధిక పోడు పట్టాలు అందుకున్న నియోజకవర్గంగా ఇల్లెందు చరిత్రకెక్కిందన్నారు. ధనియాలపాడు పంచాయతీలో 60 ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాలు మంజూరు చేయించామని, మరో 25 పట్టాలు త్వరలోనే మంజూరు చేయిస్తామన్నారు. సీలింగ్ పట్టాలను త్వరలోనే ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం మామిడిగుండాలలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు కుంజా కృష్ణ ఆధ్వర్యంలో బీజేపీ మండల మాజీ కన్వీనర్ ఎట్టి వీరభద్రంతోపాటు 40 కుటుంబాలు, కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన 100 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శీలం రమేశ్, ఖమ్మంపాటి రేణుక, పీఏసీఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, సర్పంచులు కుంజా కృష్ణ, రవి, ఎంపీటీసీ పూనెం లింగమ్మ, మండల ఉపాధ్యక్షుడు బానోత్ రమేశ్, నాయకులు వెంకన్న, ఘాజీ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి





టేకులపల్లి: మాట్లాడుతున్న హరిప్రియనాయక్, వెంకట్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హరిప్రియ

టేకులపల్లి, నవంబర్ 14: ఏజెన్సీ ప్రాంతాల్లోని తండాలను పంచాయతీలుగా చేసి అనేక అభివృద్ధి పనులు సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో చేశారని గిరిజనుల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ అన్నారు.మంగళవారం మండలంలోని బర్లగూడెంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత బోడు గ్రామానికి చెందిన పూజారి వెంకట్ కాంగ్రెస్ నుంచి హరిప్రియనాయక్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేశారు. ఆయనకు గులాబీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బర్లగూడెం పంచాయితీ పరిధి మోట్లగూడెం, జంగాలపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బర్లగూడెం గ్రామ సెంటర్‌లో స్థానిక సర్పంచ్ పూన్నెం రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో హరిప్రియ మాట్లాడారు. సీఎం కేసీఆర్ గిరిజనుల అభివృద్ధి కోసం తాగు, సాగునీరు, విద్యుత్, పోడు భూముల సమస్యలను పరిష్కరించారన్నారు. బద్దుతండా, తుమ్మల చెలక, కుంటాల, చుక్కలబోడు గ్రామాల్లో ఆమెకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా ఇల్లెందు రూరల్ మండలంలోని ధనియాలపాడు, మామిడిగుండాల, ఒడ్డుగూడెం పంచాయతీలో ప్రచారం నిర్వహించారు. మామిడిగుండాలలో ప్రచారం నిర్వహిస్తున్నప్పుడు ఓ మహిళ వద్ద ఉన్న



ఇల్లెందు రూరల్: మామిడిగుండాలలో పాపను లాలిస్తున్న హరిప్రియానాయక్

పాపకు తీసుకుని ముద్దాడి లాలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్, బోడ బాలునాయక్, నాయకులు బానోత్ రామానాయక్, బానోత్ కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, కంభంపాటి చంద్రశేఖర్‌రావు, ధారావత్ బాలాజీ, ఇస్లావత్ బాలునాయక్, దళపతి శ్రీనివాసరాజు, జాలది అప్పారావు, పూన్నెం రాంబాబు, ఈసల ఉపేందర్‌బాబు, ఆమెడ రేణుక, ఉండేటి బసవయ్య, మాలోత్ పూల్‌సింగ్, బర్మవత్ శివకృష్ణ, అనంతుల శ్రీనివాస్, ఆమెడ నాగభూషణం, కొండబత్తుల శ్యామ్, లక్కినేని రంగ, ఆంతోటి రాకేశ్, కాలే అభినయ్, కుమ్మరి కిరణ్ పాల్గొన్నారు.

### నేడు ఎమ్మెల్యే హరిప్రియ ప్రచారం

ఇల్లెందు, నవంబర్ 14: ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ బుధవారం పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం ఇల్లెందులో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటి పరిధిలోని 12, 13, 14, 15, 16వ, వార్డుల్లో ప్రచారం నిర్వహిస్తారన్నారు. 60 ఏండ్ల కలైన బస్‌డిపోను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. పట్టణంలో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, వీధివ్యాపారులకు దుకాణాల సముదాయాలు, షాపింగ్ కాంప్లెక్స్, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు తదితర అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రచారంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

### చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన అధికారులు

టేకులపల్లి, నవంబర్ 14: మండలంలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధి బొమ్మనపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌ను ఇల్లెందు, పినపాక నియోజకవర్గాల ఎన్నికల సంఘం అబ్జర్వర్ స్వపన్ సర్కార్ ఐపీఎస్ మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అధికారులకు చెక్ పోస్ట్ వద్ద అధికారులు, సిబ్బందికి సూచనాలు చేశారు. కార్యక్రమంలో టేకులపల్లి సీఐ ఇందసేనారెడ్డి, ఎస్సై గన్‌రెడ్డి రమణారెడ్డి, ఏఈ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

### స్టోరేజ్ పవర్ ప్లాంట్‌తో మనుగడ..

టేకులపల్లి, నవంబర్ 14: పంప్ స్టోరేజ్ ప్లాంట్ ఏర్పాటుతో ఇల్లెందు ఏరియాకు పూర్వవైభవం వస్తుందని సింగరేణి డైరెక్టర్ ఈఅండ్ఎం డీ సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఏరియాలోని జేకే 5 ఉపరితల గనిలో ఇల్లెందు ఏరియా జీఎం జాన్‌ఆనంద్‌తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా మనుగడకు పంప్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ఎంతో దోహదపడుతుందన్నారు. సహజ వనరులను వినియోగించి విద్యుత్తు ఉత్పత్తి చేస్తుందన్నారు. సోలార్ జీఎం జానకీరామ్ పాల్గొన్నారు.

### వానరాల ఆకలి తీర్చిన ఎంపీ వద్దిరాజు



వానరాలకు అరటిపండ్లు ఇస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

లక్ష్మీదేవిపల్లి/టేకులపల్లి, నవంబర్ 14: రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ అధిష్ఠానం అప్పగించిను బాధ్యతల్లో భాగంగా మంగళవారం తన కాన్వాయ్‌లో ఇల్లెందు నుంచి కొత్తగూడెం వెళ్తున్నారు. మార్గమధ్యంలోని టేకులపల్లి మండలం తొమ్మిదో మైలు తండాలో రోడ్లు పక్కన ఆయన పదుల సంఖ్యలో వానరాలను చూశారు. అవి ఆకలితో నకనకలాడుతున్నాయని గుర్తించి కాన్వాయ్‌ని ఆపారు. ఎంపీ, ఆయన సిబ్బంది కారు దిగి వచ్చి వాహనాల్లో ఉంచిన పండ్లను వానరాలకు అందించారు. తిరిగి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

### బీఆర్ఎస్‌లో 80 కాంగ్రెస్ కుటుంబాలు చేరిక



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దిండిగాల

ఇల్లెందు, నవంబర్ 14: పట్టణంలోని 19వ వార్డుకు చెందిన 80 కాంగ్రెస్ కుటుంబాలు, స్థానిక యువకులు మక్బూల్, విజయ్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాసరెడ్డి సమక్షంలో చేరారు. వీరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. పట్టణంలో వందల కోట్లతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే బానోత్ హరిప్రియను ఈ నెల 30న జరుగనున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కోక్కు నాగేశ్వరరావు, మనోహర్ తివారి, లాల్‌సింగ్, సైదులు, రాజశేఖర్, రమేశ్, సలీం, సురేశ్, శివాజీ, షమీం, సల్మా, శోభ, ఫరిదా, గోరిబీ, పద్మ, బాలమ్మ, ఉమా, పుష్ప తదితరులున్నారు.

### బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతాం

**సర్పంచ్‌లు సక్కుబాయి, అమర్‌సింగ్**

పాల్వంచ, నవంబర్ 14: పాల్వంచ మండలం లక్ష్మీదేవిపల్లి పంచాయతీలో జలగం వెంకటరావుకు సర్పంచులు మద్దతు తెలిపినట్లు సోషల్ మీడియాలో వచ్చిన వార్తలపై మంగళవారం సోములగూడెం సర్పంచ్ ముక్తి సక్కుబాయి, బిక్కుతండా సర్పంచ్ భూక్యా అమర్సింగ్ స్పందించారు. మంగళవారం వనమా వెంకటేశ్వరరావును ఆయన నివాసంలో కలిసి తాము బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామని చెప్పారు. వనమాతోటే మా పయనం, ఆయన గెలుపు కోసం కృషిచేస్తామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావుకు మద్దతు ఇవ్వడం లేదని స్పష్టంచేశారు. కార్యక్రమంలో కిలారు నాగేశ్వరరావు, జడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, సొసైటీ చైర్మన్ కాంపెల్లి కనకేశ్, కనగాల బాలకృష్ణ, పాండురంగాపురం సర్పంచ్ జగదీశ్, లక్ష్మీదేవిపల్లి ఉపసర్పంచ్ శేఖర్ పాల్గొన్నారు.



సర్పంచ్‌లతో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు